# లో గుట్టు

రచన: బి. విశ్వేశ్వరరావు

"అందరికి ఉచితము. హనుమాన్ ఉపాసకులైన శ్రీమాన్ వేదమూర్తులు వారిచే అద్భుత జోస్యం వేలాద్రి గ్రామంలో చెప్పబడుతూంది."

ఈ ప్రకటన పత్రికల్లో చూచేసరికి చెప్పొద్దూ నాకే గనుక రెక్కలుంటే అమాంతంగా ఎగిరి వేలాద్రి గ్రామం చేరుకొనే వుండేవాణ్ణి. నాకు జోతిషం అంటే అదో పిచ్చి. కానీ మరీ కొండంత లేకపోయినా గుట్టంత మాత్రం వుండేదని నిస్సందేహంగా చెప్పొచ్చు. ఏలాగైనాసరే వేలాద్రికి వెళ్ళాలంటే వెళ్ళాలనుకున్నాను.

ఉదయం ఐదుగంటల బండికే బయల్దేరాను. అక్కడికి చేరుకొనేసరికి సరిగ్గా ఎనిమిదిగంటలైంది. తిన్నగా స్టేషనునుంచి వాళ్ళవాళ్ళ నడుక్కుంటూ జోష్యులవారున్న చోటికి దారితీసాను. అక్కడి కెళ్ళి చూచేను కదా! నాకే ఆశ్చర్యమేసింది. ఎనిమిదిగంటలకే జనం కిటకిటలాడుతూంది! జోష్యం చెప్పేతను ఎంత మేధావంతుడయితే అతనికోసం ఇంత/జనం ఇక్కడ ఎనిమిదిగంటలకే కాచుకొని కూర్చుంటారు? అని అనుకుంటూ చొరవచేసుకొని లోపలికెళ్ళాలనుకొన్నాను. కానీ ఏమీ లాభం కనబడలేదు. మళ్ళీ వచ్చినదారే పట్టుదామని అనుకొన్నాను లోపలి కెళ్ళడానికి ఏమాత్రం సాధ్యపడదు. మరేలా జోష్యం చెప్పించుకోవడం? మనకే గనుక అదృష్టమనేది వుంటే ఆయన ఇందరిలో మొట్టమొదట మనల్నే పేరెట్టి పిల్చి జోష్యం చెప్పకూడదూ! అని నాకు నేనే సమాధాన పరచుకొన్నా. అక్కడ వున్నవాళ్ళనీ ఎప్పుడు జోష్యం చెప్తారని అడిగాను. అందుకు అక్కడ వున్న ఒకాయన "మీరిలా తొందరపడితే లాభంలేదు. స్వాములవారు ఇంకా నిష్టనుంచి లేవలేదు" అని చెప్పాడు. "అయితే ఎప్పుడు లేస్తారు?" అని మళ్ళీ అతన్నే ప్రశ్నించాను. "అదేమో, నే నేలా చెప్పగలను. రోజూ తొమ్మిది, లేక పదింటికల్లా లేవడం మామూలు. కానీ ఒకొక్కరోజు పన్రెండు వొంటిగంట కూడా అవుతుంది. అక్కడ వున్న వాళ్లు కాచుకొనే వుండాలి" అంటూ సమాధాన మిచ్చాడు.

గంట పదకొండు దాటింది. కానీ స్వాములవారింకా నిష్టనుంచి లేచారుకారు. ఇంకెంత కాలమని కాచుకొని కూర్చోనూ? కడుపులో ప్రేగులు ఆకలో అనట్లు అరుస్తున్నాయి. ప్రక్కన హోటలుకెళ్ళి కాఫీనైనా పోయించుక వద్దామని హోటలుకెళ్ళి కూర్చున్నాను. మొదట్లో నన్నెవరూ గమనించలేదు. తొమ్మిదణాలాన్నరకుఫలహారాలారగించాక హోటల్ యజమాని "ఏమండీ మీదేయూరు" అని పలకరించాడు. ఇదే సమయమని "మాది పొరుగూరు

---

## ఆనందవాణి

★

రచయితలు చాలామంది తాము పంపించ రచనలు ప్రకటింపబడతాయో లేదో తెలియక చాలా తహతహపడుతూ వుంటారు.

మీ రచనలతో బాటు పోస్టుబిళ్ళలు కూడా పంపిస్తే సాధ్యమైనంతత్వరలో, ప్రకటించేదీ లేనిదీ తెలియబరుస్తూ, ప్రకటించడానికి వీలులేనియెడల సదరు రచనలు త్రిప్పి పంపబడును.

ఆనందవాణికి ఏజంట్లు, చందాదార్లు మొదలయినవారు పంపించే మనియార్డర్లు వ్యక్తులపేర గాకుండా "మేనేజరు, ఆనందవాణి, నెం. 12, తంబుచెట్టి వీధి, మద్రాసు" అని వ్రాసి పంపవలెను.